




# మహిమ శబ్దం

...శబ్దము వచ్చిన తరువాత
యేసు మాత్రమే అగపడెను
- లూకా 9:36

ఆధ్యాత్మిక వారపత్రిక

RNI No. APTEL/2007/20130
Postal Regd. No. H/RMY/61/2023-25
Despatch Head Post Office, RJY

Post Box No.3, SriRamNagar Post, RJY-5
www.mahimasabdam.com
mahimasabdam.tv@gmail.com

సంపుటి : 20 సంచిక : 52 ఎడిటర్ : జి.ఎన్.రావు, 9390209376 శుక్రవారం, మార్చి 14 - 20, 2025 వెల : నెలలో పక్షమునకు రూ. 25/- పేజీలు : 8






## సిలువలో ప్రేమానుబంధం

**ఇదిగో నీ కుమారుడు - ఇదిగో నీ తల్లి**

"యేసు తన తల్లియు, తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి యిదిగో నీ తల్లి అని చెప్పెను. ఆ ఘడియ నుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను" (యోహాను 19:26,27).

ఇది వరకు యేసుక్రీస్తు తన తండ్రితో మరియు తోటి నేరస్థునితో కలిగియున్న సంబంధాన్ని చూసాము. ఇప్పుడు తన తల్లితో గల సంబంధాన్ని చూద్దాం. సిలువ వైపు ఒంటరిగా నిలుచుండి చూచుచున్న తన తల్లిని చూచి తన కర్తవ్యాన్ని గ్రహించాడు.

**దేవుడు మరియను ఎందుకు ఎన్నుకున్నాడు :**

గుణవతియైన స్త్రీని గూర్చిన లేఖన భాగంలో, "ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు" అని గుర్తింపబడింది (సామెతలు 31:28). ఆ మాటను కె.జె.వి ఈ విధంగా తెలుపుతుంది. "ఆమె పిల్లలు లేచి, ఆమె అనుగ్రహము పొందినదని అందురు".

లూకా 1లో, మరియొకరి తల్లిని ధన్యురాలని పిలిచేలా మనం ప్రోత్సహింపబడ్డాం. 42వ వచనంలో, కాబోయే ఒక తల్లిని, "స్త్రీలలో నీవు ఆశీర్వదింపబడినదానవు" అని ఎలీసబెతు అంది. "స్త్రీలలో నీవు అత్యధికంగా ఆశీర్వదింపబడినదానవని" దాని భావం. 48వ వచనంలో ఆ స్త్రీ స్పందించుతూ, "ఇది మొదలుకొని అన్ని తరములవారును నన్ను ధన్యురాలని యందురు" అని ప్రత్యుత్తర మిచ్చింది. తన పిల్లలను ఆమెను ధన్యురాలని అనడం మాత్రమేగాక, ఆమె దేవునిచే ఆశీర్వాదింపబడినట్టు ప్రజలందరు ఆమెను గుర్తిస్తారు. ఈ లేఖన భాగం ప్రభువైన యేసు తల్లియైన మరియను గూర్చి మాట్లాడుతుంది.

తల్లులందరు దీవించబడినవారే, అయితే మరియ ప్రత్యేకంగా దీవించబడింది. ఆ కాలం జన్మించిన యూదా స్త్రీలందరిలో, తన కుమారునికి తల్లిగా ఉండునట్లు దేవుడు మరియను కోరుకున్నాడు. ఈ వాస్తవాన్ని మనం ఆలోచించేటప్పుడు, "ఎందుకు? మరియలో ఉన్న ప్రత్యేకత ఏమి?" అని మనం అడుగుతాం.

ఆమెనే కోరుకొనవలసినదిగా దేవునికి ఎలాంటి నిర్బంధం లేదు. మరియ ఎంతో మంచిదియు పరిపూర్ణురాలైనందున దేవుడు ఆమెను కోరుకొన వలసివచ్చిందని లేఖనాలు చెప్పలేదు. తన కృపను తెలిపేటందుకు దేవుడు ఆమెను కోరుకున్నాడు. దూత మరియను ఈ మాటలతో పలుకరించాడు. "దయా ప్రాప్తురాలా నీకు శుభము" (లూకా 1:28). "దయా ప్రాప్తురాలా" అనేది కృప పొందిన దానా అనే భావంతో చెప్పబడింది. "కృప" అనేది "నిష్కారణపు ప్రేమ" - నిర్హేతుకమైన దయను సూచిస్తుంది. అయినప్పటికిని, దేవునిచే ఏర్పరచుకొనబడడానికి, మరియకు కొన్ని విశేష లక్షణాలున్నాయి. అందువలన, "ఆ గుణలక్షణాలేవి?" అని మరల అడుగుతాం. ఈ పాఠంలో, "దేవుడు ఎందుకు మరియను కోరుకున్నాడో" కనుగొనడానికిగాను ఆమె జీవితాన్ని పరిశీలించుదాం.

దేవుడు మరియను ఎందుకు ఏర్పరచుకున్నాడు? దాదాపుగా అసాధ్యంలా తోచే పనిని దేవుడు మరియకు ఎందుకు అప్పగించాడో సూచించే కొన్ని గుణలక్షణాలను చూద్దాం...

1. తన బుద్ధిని ఉపయోగించుకోడానికి ఆమె భయపడలేదు.
2. ఆమె దైవభక్తిగల యువతి.
3. దేవుని యందు, ఆయన శక్తియందు **(తరువాయి 4వ పేజీలో)**




**పూర్వ చరిత్ర :**

"సిలువ"ను గ్రీక్‌లో "స్టారోస్" (Stauros) అంటారు. బైబిల్ ప్రకారం "సిలువ" పద ప్రయోగం నాలుగు కోణాల్లో ఆవిష్కరణ అవుతోంది. 1). అక్షరార్థం, 2). మానవ విమోచనకు సంకేతం, 3). సిలువపై యేసు పొందిన పరార్థ (Vicarious) మరణం, 4). విశ్వాసికి ఎదురయ్యే శ్రమలు, బాధ్యతలు "Crux" అనే లాటిన్ పదం నుండి Cross పుట్టింది. సాంప్రదాయ బద్ధంగ సిలువ నాలుగు ఆకారాల్లో కన్పిస్తోంది. 1. The Crux Immissa అడ్డకొయ్య కంటె నిలువ కొయ్య **(తరువాయి 2వ పేజీలో)**






**(1వ పేజీ తరువాయి)** పొడవుగా వుంటుంది. (†) దీని మీదే ప్రభువు మరణించాడు. 2. The Crux Commissa దీన్నే సేంట్ ఆంథోనీ సిలువంటారు. ఇది T ఆకారంలో వుంటుంది. 3. The Greek Stauros దీన్లో నిలువు కోయ్య, అడ్డ కొయ్య కొలతలు సమానంగ వుంటాయి; నిలువు కొయ్య మధ్యలో అడ్డ కొయ్యను బిగిస్తారు + (ప్లస్‌లా). 4. The Crux Decussata దీన్ని సేంట్ ఆంద్రూస్ సిలువ అంటారు; అంటు (X) రూపంలో వుంటుంది.

సిలువ శిక్షను రూపకల్పన చేసిన ఘనత ఫోనీషియన్స్‌దే. నేరస్థుల్ని చంపేందుకు వాళ్లు మొదట్లో - బల్లెంతో పొడవడం, నూనెలో ఉడికించడం, గొంతు నులమడం, నీళ్లలో ముంచడం, వాతలు వేయడం, మొ॥ కిరాతక చర్యలు చేసేవారు. ఈలాంటి శిక్షలు విధించడంలో అష్షూరీయులు కూడ తక్కువ తినలేదు. కాని ఈ శిక్షల వల్ల నేరస్తులు త్వరగా చనిపోయ్యే వాళ్లు; వాళ్లు ఘోరం బాధలు అనుభవిస్తు మరి నిదానంగా చావాలని సిలువను కనిపెట్టారు ఫొనీషియన్లు. తద్వారా నేరస్తులు రెండు మూడు దినాల వరకు చావక బాధపడ్తుండే వారట - ప్రజల బోద్యంగ ప్రజలు చూస్తోంటే, అవమానం ఒకవేపు, మరోవైపు కీటకాలు, ఈగలు, తీరా చనిపోయాక శవాలను అలా పడేసే వారు. వాటి కోసం నక్కలు, తోడేళ్లు దుమ్ము గొండ్లు, రాబందులు పొంచి వుండేవి.

నేరాలు అరికట్టడానికి రోమన్స్ సిలువను అనుకరిస్తు మరికొన్ని సూత్రాలు చేర్చి ఆ కళలో సైనికులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేవారు. చరిత్రలో స్పార్టు కస్ తిరుగుబాటు సంధర్భాన ఒకే రోజు ఆరువేల మందిని సిలువ వేసి చంపినట్టు చరిత్ర. రోమన్ ప్రభుత్వ తొలి దినాల్లో సిలువ శిక్ష బానిసలకు, దేశ రాజ ద్రోహులకు విధించేవారు. శిక్షవిధించే అధికారి - Pone Crucem Servo (బానిస మీద సిలువ మోపాలి) అని తీర్పు జారీ చేసే వాడు. నేల మీద నిటారుగ వుండే కొయ్య (ఆరడుగుల)ను Stipes Cuucis, అడ్డకొయ్యను Patibulum పూర్తి సిలువను Crux Humilis అంటారు. రోమన్స్ - దరిమిలా మరో సిలువను (Crux Sublimus) కూడ వాడారు. అదింకా ఎత్తుండేది. రెగ్యులస్, బోమిల్కర్, మొ॥ రాజ ద్రోహులకు దాన్ని వాడారు. గొల్గొతాకు ప్రభువు మోసుకువెళ్లింది. అడ్డకొయ్యనే - అంటారు. పండితులు ఏదేమైనా, సిలువ అవమానానికి సంకేతం. కాని ప్రపంచవ్యాప్తంగా నేడది క్రైస్తవ విశ్వాసులకు రక్షణాభరణం, రక్షణాధారం! దానిపై ప్రపంచ భాషల్లో ఎన్ని గ్రంథాలో! ఎన్ని పాటలో! ఎన్ని సినిమాలో! దాన్ని నమ్ముకున్నందుకు చరిత్రలో - విశ్వాసులకు ఎన్ని హింసలో! ఎందరు హత సాక్షులో!! సిలువ బలిమిని మానవులు అనుభవించగలరే కాని అంచనా వేయలేరు సుమా!

**సిలువ - దేవ శాస్త్రం :**

రక్షకుడైన యేసు క్రీస్తు ప్రభువు మానవ విమోచనార్థం సిలువపై "దేవుని గొఱ్ఱెపిల్లగా బలి పశువుగా మరణించినందున "సిలువ" క్రైస్తవ విశ్వాసానికి కేంద్ర బిందువై ప్రపంచ ఖ్యాతి గడించింది. హెబ్రూ మేధావి గమలియేలు శిష్యుడు, రోమన్ పౌరుడు, పరిసయ్యుడు (అపొ.కా. 22:3,28; 23:4-6) ఒకప్పుడు క్రైస్తవ సంఘ హింసకుడు (అపొ.కా. 22:4) ఐన పౌలు యొక్క ఆధ్యాత్మిక, తాత్విక చింతనలో సిలువ - ప్రముఖ దేవ శాస్త్రాంశమైంది. "బాప్తిస్మ మిచ్చుటకు క్రీస్తునన్ను పంపలేదు గాని క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు... సువార్త ప్రకటించుటకే ఆయనన్ను పంపెను. సిలువను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెర్రితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" (1కొరింథీ 1:17,18). అవిశ్వాసులకును, విశ్వాసులకును మధ్య అది సమాధానకారకమైంది (ఎఫెసీ 2:16). సిలువ రక్తము పాపులకును దేవునికిని మధ్య సంధికూర్చిన దైవసాధనం (కొలొస్స 1:20). ధర్మ శాస్త్రం పాపికి విధించే శిక్షను సిలువ ఎత్తి వేసింది (కొలొస్స 2:13-15). హెబ్రీయులకు సిలువపై వ్రేలాడినవాడు శాపగ్రస్తుడు (ద్వితీ 21:22,23; గలతీ 3:14). సిలువ నెక్కిన వాడు రోమన్సుకు నీచుడు. అయితే "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను. ఇకను జీవించు వాడను నేను కాను, క్రీస్తే నా యందు జీవించుచున్నాడు" (గలతీ 2:20) అన్నాడు పౌలు ఎంత పరివర్తనం సిలువ బలిమి యొక్క ప్రభావమది.

**సిలువ శిక్ష :**

మానవుడెరిగినంతవరకు సిలువ శిక్ష అతిభయంకరమైనది. క్రూరమైనది. బైబిల్లో సిలువమరణాన్ని చిత్రించిన సువార్తికులు కూడ "ఆయన్ను సిలువ వేసారు" అన్నారే (మత్తయి 27:35; మార్కు 15:25) కాని దాని వివరణ ఇయ్యలేదు. యూదుల మహాసభ విచారణ, రోమన్ విచారణ అనంతరం ప్రభువుపై సిలువను మోపి గొల్గొతాకు నడిపించారు. అంతిమ శిక్షకు ముందే ఆయన్ను దేహాన్ని కొరడాతో దున్నారు (యెషయ 50:6; కీర్తనలు 129:3; మత్తయి 20:19; మార్కు 15:15; యోహను 19:1). సిలువను నిలుపక ముందు నేరస్తుని చేతుల్ని, కాళ్లను సిలువకు తాళ్లతో కట్టేసే వారు, లేదా మేకులతో బిగించే వారు. ప్రభువుకు మేకులు కొట్టి త్రాళ్లతో కూడా బిగించారని కొందరు చరిత్రకారులంటున్నారు. అలా బిగించాక దేహం ఎటు కొంచెం కదిపినా తీవ్రమైన బాధ జ్వరం కూడ వస్తుందట.

వైద్య పరంగా - విశ్లేషకులు ఇలా అంటున్నారు. చాచిన రెండు చేతులపై దేహం వ్రేలాడినప్పుడు రక్తం - దేహంలోని చివరి భాగాలకు చేరుకొంటుంది. ఆరు నుండి పది నిముషాల్లో రక్త ప్రసరణ స్తంభించి నాడి తీవ్రత పెరుగుతుంది. గుండెలో రక్తం లేనందున మూర్ఛదాపురిస్తుంది. ఇహ తుది మెట్టు - మరణం. మరణాన్ని త్వరపెట్టాలని నేరస్తుల కాళ్లు విరుగగొట్టేవారు. అయితే (కీర్తనలు 34:20; యోహాను 19:33-36). ప్రభువు మరణించిన విధానాన్ని కళ్లారా చూసిన రోమన్ శతాధిపతి "నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే" అన్నాడు (మార్కు 15:39; మత్తయి 27:54). పిలాతు కూడ ఆశ్చర్యపడినాడు (మార్కు 15:44). అంతేనా? యూదుల అధికారియైన నికోదేము, యూదుల పట్టణపు సభ్యుడైన అరిమతయియ యోసేపు అనే ప్రముఖులు - ప్రభుని దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు (మత్తయి 27:57-60; మార్కు 15:42-46; లూకా 23:50-53; యోహాను 19:38-42). ఆ ఇద్దరు సన్‌హెడ్రిన్ సభ సభ్యులు. అనగా ఏ మహాసభ ప్రభువును సిలువ వేయించిందో ఆ సభా సభ్యులు ప్రభువును గౌరవించారు. వారితో సిలువ బలిమి మాట్లాడింది! మనతో మాట్లాడుతోందా?

సిలువ బలిమి నన్ను, నా వంటి ఘోరపాపుల్ని ఇంకెందరినో మార్చేసింది. ఎందరో దుర్మార్గులను సన్మార్గానికి నడిపించి, కర్కశ హృదయులను కరిగించి కరుణాయుత కార్యాలకు పురిగొల్పింది. నరహంతకులను నరక మార్గం నుండి రక్షణ మార్గానికి మళ్లించింది. రాక్షసుల రాతి గుండెలను రమ్యమైన రతనాలుగ మార్చి రక్షకుని సేవా కిరీటంలో పొదిగింది. సిలువ బలిమిని నమ్మిన వాళ్లే నేటి ప్రపంచ జనాభాలో అధిక సంఖ్యాకులని నిరూపించింది. క్లుప్తంగా సిలువ బలిమిని ఇలా క్రోడీకరించవచ్చు.

**C - Compassion** = కనికరము - గ్రీక్ Oikterio (మత్తయి 5:7; 9:36; 14:14; మార్కు 6:34; ఫిలిప్పీ 2:1; కొలొస్స 3:12; 1యోహాను 3:17 మొ॥)

**R - Redemption** = విమోచన - గ్రీక్ Apolutrosis (లూకా 2:38; రోమా 3:24; 1కొరింథీ 1:30; ఎఫెసీ 1:7; కొలొస్స 1:14; హెబ్రీ 9:12,15 మొ॥)

**O - Obedience** = విధేయత - గ్రీక్ Hupakoe (మత్తయి 26:39; లూకా 2:51,52; రోమా 6:10; 2కొరింథీ 7:15; 10:6; ఫిలిప్పీ 2:6-11; హెబ్రీ 10:10,14,18 మొ॥).

**S - Sanctification** = పరిశుద్ధ పరచుట - గ్రీక్ Hogiasmos (రోమా 6:19,22; 1కొరింథీ 1:31; 1థెస్స 4:3; 2థెస్స 2:13; 1తిమోతి 2:15; హెబ్రీ 12:14; 1పేతురు 1:2 మొ॥).

**S - Salvation** =రక్షణ - గ్రీక్ Soteria (లూకా 1:75; 19:9,10; అపొ.కా. 4:12; రోమా 1:16; 2థెస్స 2:13; 2తిమోతి 1:10 మొ॥).

ఈ ఐదు పదాల మీద ఐదు గ్రంథాలే వ్రాయొచ్చు. ఇవి కేవలం వ్యక్తిగత ధ్యానం కొరకు సూచనలే. ఈ పదాల్లో స్ఫురించే దైవలక్షణాలను, ప్రభువు మానవులందరి కొరకు సాధించిన విజయాలను చిత్త శుద్ధితో ధ్యానిస్తే, అవే విశ్వమానవ రక్షణకు మూల సూత్రాలై భాసిస్తాయి, ప్రభావిస్తాయి. **- ఆచార్య డా॥ డి.వి.దానియెల్**

## మాదిరి

మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము (1తిమోతి 4:12).

ముంబాయి హార్బర్ నకు అనేక ఓడలు వచ్చుచుండును. ఏ ఓడ అయినను నేరుగా తీరమునకు రాదు. ఏ ఓడ ఎచ్చట తీరమునకు చేరవలెనో ముందుగా నిర్ణయించబడును. అవి తీరమునకు కొంచెము దూరములో ఆగియుండును. ఒక చిన్న పడవ వెళ్లి ఒక త్రాడును ఆ నౌకకు కట్టి పడవ తీరమునకు వచ్చుచుండును. పెద్ద నౌక చిన్న పడవను అనుసరించి వచ్చుచుండును.

ఇతరులను సత్ప్రవర్తన కలిగియుండుమని బోధించుట కంటె చిన్న మాదిరి చూపించుట మేలు. వేలాది మాటల కంటే ఒక్క చిన్న మాదిరి ఎంతో ప్రభావము చూపును. మన పిల్లలకు బోధించుట కంటె మాదిరి చూపుట వలన వారిని సత్ ప్రవర్తనలో నడుప గలము - డాక్టర్ పి.బి.మనోహర్

## ఉపమానం

# ఇది తల్లి ప్రేమ... అది కల్వరి ప్రేమ

2014వ సంవత్సరం మార్చిలో జపాన్‌లో తీవ్రవైన భూకంపం సంభవించింది. రక్షక బృందాలు శిథిలాలను తొలగిస్తున్నప్పుడు మట్టిపెళ్ళల మధ్య ఒక మహిళ కనిపించింది. ఆమె బ్రతికి ఉండవచ్చుననే ఆశతో వారు కొన్ని గంటలపాటు కష్టపడి జాగ్రత్తగా ఆమె దేహాన్ని వెలికితీయగలిగారు కానీ అప్పటికే ఆమె చనిపోయి ఉంది. ఆమె చేతుల మధ్య గుండెకు ఆనుకుని ఒక దుప్పటి ఉంది. దాన్ని పట్టించుకోకుండ ఆ మృతదేహాన్ని అలాగే వదిలేసి మరో ఇంటి శిథిలాలను శోధించడానికి వీరు అక్కడ నుంచి ముందుకు కదిలారు. అయితే వారి మనసులను ఏదో సందేహం వెనక్కిపట్టి లాగింది. వెంటనే తిరిగి వచ్చి, ఆమె చేతులను విడదీసి దుప్పటిని మెల్లిగా తెరిచి చూశారు. అందులో ఓ బిడ్డ! మూడ్నెళ్ళల వయసున్న ముక్కుపచ్చలారని పసిబిడ్డ. ప్రాణం లేని తల్లి దేహం ఆసరాగా ప్రాణం నిలుపుకున్న ఆ బిడ్డ నిశ్చింతగా నిద్రపోతుంది. సమాచారం అందుకుని హుటాహుటిన అక్కడికి వచ్చిన వైద్యుడు ఆ పసికందును పరీక్షించి ఎక్కడా గాయాలు లేవని, ప్రాణాపాయం లేదని తేల్చడంతో అక్కడివారంతా సంతోషంతో నిట్టూర్చారు. అదే సమయంలో దుప్పటి పొరల్లో కనిపించిన సెల్‌ఫోన్‌పై వారి దృష్టి పడింది దాన్ని తీసి చూశారు. అందులో ఒక సంక్షిప్త సందేశం "కన్నా... నువ్వు బ్రతుకుతావు. అంతేకాదు బ్రతికినన్నాళ్ళూ ఈ అమ్మకి నువ్వంటే ఎంతిష్టమో గుర్తుంచుకుంటావు" అంటూ బిడ్డకు వీడ్కోలు ఇస్తున్నట్లుగా ఆ తల్లి ఇచ్చిన సందేశం అక్కడి రాళ్ళను కూడా కరిగించేంత హృద్యంగా ఉంది. అక్కడున్న వారందరూ కంటతడి పెట్టారు. ఎంత గొప్ప తల్లిప్రేమ.

తాను చనిపోయినా తన బిడ్డను బ్రదికించింది. ఈ తల్లి మన అపరాధముల చేతను మన పాపముల చేతను మనము చచ్చిన వారమై యుండగా క్రీస్తు మన కొరకు కలవరి సిలువలో చనిపోయాడు. ఆయన మనకు బదులుగా చనిపోవడం వలన మనము తిరిగి ఆయన వలన బ్రదుకుచున్నాము. బ్రతికున్న బిడ్డను తాను చనిపోయి బ్రదికించింది ఆ తల్లిప్రేమ. చనిపోయిన మనలను పరిశుద్ధ రక్తములో కడిగి తిరిగి బ్రతికించి నీతిమంతులుగా చేస్తుంది కలువరి ప్రేమ. ఇది యేసయ్య ప్రేమ. **- కల్వరి నక్షత్రాలు**




**2025 మార్చి 14, శుక్రవారము :**

ఈరోజు హోలీ పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికొరకు ప్రార్థించండి. నశించిన దానిని వెదకి రక్షించుటకు యేసుక్రీస్తు వచ్చెనని వారు నమ్మునట్లు వారు రక్షింపబడాలని భారముతో ప్రార్థించండి.

**2025 మార్చి 15, శనివారము :**

ఇండియాలో నివసిస్తున్న బంజారా ప్రజల కొరకు ప్రార్థించండి. తెలంగాణ ప్రభుత్వము ఈ బంజారీయుల కొరకు ఈరోజు సెలవు దినము ప్రకటించింది. బంజారీలు ప్రభువును నమ్మి రక్షణ పొందాలని వారి కొరకు దయతో ప్రార్థించండి.

**2025 మార్చి 16, ఆదివారము :**

లిబియా దేశం కొరకు ఈరోజు ప్రార్థించండి. 96% సున్ని ఇస్లామీ దేశము లిబియా దేశం. 1992 నుండి సువార్త ప్రకటించుటకు ద్వారాలు మూయబడిన దేశము లిబియా. దేవుడు ఈ ప్రజల కొరకు బహిరంగ సువార్త ప్రకటించబడుటకు ద్వారాలు తెరుచున్నట్లు భారముతో ప్రార్థించండి.

**2025 మార్చి 17, సోమవారము :**

కెనడాలో నివసిస్తూ వున్న ప్రవాస భారతీయుల కొరకు ఈరోజు ప్రార్థించండి. ఇక్కడ రెండు లక్షల మంది సిక్కులు, రెండు లక్షల 50 వేల మంది హిందువులు, 1,90,000 మంది ముస్లింలు ఇక్కడ నివసిస్తున్నారు. ఈ ప్రజలందరికీ సువార్త ప్రకటించబడుటలేదు. ఈ ప్రజలందరి రక్షణ కొరకు మన ప్రభువు తన సేవకులను నడిపించాలని కోరి ప్రార్థించండి.

**2025 మార్చి 18, మంగళవారము :**

మూడు రాజధానుల దక్షిణాఫ్రికా కొరకు ఈరోజు ప్రార్థించండి. కేప్ టౌన్ శాసనసభ, ప్రేటోరియా రాజధాని పరిపాలన, బ్లోయింగ్ ఫౌంటెన్ న్యాయస్థానములుగా పనిచేయుచున్న దేశంలో 80 శాతం క్రైస్తవులు ఉన్నారు. వీరు ప్రభువు కొరకు నూతనాత్మలు సంపాదించినట్లు ప్రార్థించండి.

**2025 మార్చి 19, బుధవారము :**

యామిన్ దేశం కొరకు ఈరోజు ప్రార్థించండి. యామిన్‌లో క్రైస్తవులు 0.05 మాత్రమే ఉన్నారు. ఈ దేశంలోని ముస్లింలను క్రైస్తవులుగా మార్చుటము చట్టరీత్యా నేరము. అయినా ఒత్తిడిల మధ్య సువార్త ప్రచారము కొనసాగుతూనే ఉన్నది. యామిన్ ప్రజలు యేసును ఆరాధించుటకు ఆత్మలను రక్షించుటకు దేవుడు స్వేచ్ఛను కల్పించాలని దయతో ప్రార్థించండి.

**2025 మార్చి 20, గురువారము :**

ఐరోపాలోని మాసిదోనియా కొరకు ప్రార్థించండి. ఈ రోజుల్లో సువార్త ప్రకటించువారు మాసిదోనియాలో చాలా తక్కువ మంది ఉన్నారు. పశ్చిమ మాసిదోనియా దేబార్ నగరంలో 84% ముస్లింలు ఉన్నారు. ఈ తుర్కి ముస్లింలకు ఎవరు సువార్త అందించడం లేదు. కొందరు మాత్రమే తమ గృహములలో కూడి ప్రార్థించుచున్నారు. ఈ తుర్కీయులందరూ ప్రభువును అంగీకరించి యేసు కొరకు సాక్షులుగా జీవించాలని ప్రార్థించండి.

# ఉచితముగా దైవసందేశాల పుస్తకాలు

26 సంవత్సరాలుగా బైబిల్ టీచర్‌గా, పాస్టర్‌గా అనుభవముతో, పరిశుద్ధాత్మ శక్తితో డా॥గుమ్మడి సామ్యూల్ మోజెస్ గారు రచించిన ఈ క్రింది పుస్తకాలను బైబిల్ బోధకులుగా పనిచేయుచున్న వారికి ఉచితముగా ఇవ్వబడతాయి. క్రింద ఇవ్వబడిన అడ్రస్ నందు ఎంతో విలువైన ఈ పుస్తకాలను మీరు వ్యక్తిగతంగా వచ్చి ఉచితంగా పొందవచ్చును.

1. యేసుక్రీస్తు సిలువ శ్రమల వర్తమానములు
2. యేసుక్రీస్తు - కొండమీద నుండి చేసిన ప్రసంగము (భిన్నమైన శిష్యత్వము)
3. క్రిస్మస్ ముఖ్య వర్తమానములు
4. బైబిల్‌లోని గొప్ప మహిళలు
5. బైబిల్ ఆధారిత భవిష్యత్తుకాల సంఘటనలు (రెండవ ప్రచురణ)
6. పరిశుద్ధాత్మ యొక్క చిహ్నములు
7. అమూల్యమైన బైబిల్ వర్తమానములు

**డా॥ గుమ్మడి సామ్యూల్ మోజెస్** Ph.D., D.D.
బైబిల్ టీచర్, చర్చ్ ఆఫ్ గాడ్
డోర్.నెం.56-14-8, జడ్జ్ బంగ్లా దగ్గర, విద్యానగర్, రాజమండ్రి, సెల్: 98491 59840

## ఘనముగా జరిగిన
# పరిశుద్ధాత్మ అగ్ని సదస్సు




2025 మార్చి 8వ తేది శనివారం ఉ॥ 10 గం॥లకు రాజమండ్రి, తుమ్మలోవలో ఉన్న జీసస్ క్రైస్ట్ వర్షిప సెంటర్‌లో పరిశుద్ధాత్మ అగ్ని సదస్సు ఘనముగా జరిగింది. ఈ కార్యక్రమమునకు రెవ.తీడరఘు గారు అధ్యక్షులుగా ఉండి వాక్యసందేశము అందించారు, బ్రదర్ కరుణ కుమార్ గారు స్తుతి ఆరాధన చేయగా, తదుపరి 150 మంది సంఘ బిడ్డలకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. అనంతరం జీసస్ క్రైస్ట్ వర్షిప్ సెంటర్ వారు కొండగుంటూరులో ఉన్న 60 మంది కుష్ఠువ్యాధి ఉన్నవారికి భోజనము ఏర్పాటు చేసారు.











2025 మార్చి 20న విడుదల
మహిమ శబ్దం పబ్లికేషన్స్ ద్వారా సహోదరులు ప్రేమ్ రాజు గారి రచనలో వెలువడుతున్న "ఆధ్యాత్మిక నక్షత్రాలు" పుస్తకం 2025 మార్చి 20వ తేదిన విడుదల కాబోతుంది.
వివరములకు సంప్రదించండి 98667 70708 99599 17910



# యేసుక్రీస్తు సిలువలో పలికిన మూడవ మాట




**(1వ పేజీ తరువాయి)** ఆమె నమ్మిక ఉంచింది.

4. ఆమెకు వినయ స్వభావముంది.
5. ఆమె దేవుని చిత్తానికి లోబడుతుంది.
6. ఆమె లేఖనములనెరిగినది.
7. ఆమె ధైర్యము గలది.
8. బాధ్యత వహించడానికి ఆమె యిష్టపడింది.
9. తన కుమారునియందు నమ్మకాన్ని ఆమె వ్యక్తపరచింది.
10. ఇతరుల క్షేమాన్ని గూర్చి ఆమె అక్కర కలిగియుంది.
11. తన పనిలో కడవరకు ఆమె నమ్మకంగా ఉంది.

జీవిత కార్యకలాపాల్లో విజయవంతంగా ఉండడానికి ఈలాటి గుణలక్షణాలు ఎవరికైనా సహాయపడతాయి. తన పరిచర్యలో దేవునిచే వినియోగించబడడానికి ఎవనికైనా యోగ్యతను కలిగిస్తాయి.

**మరియ ఎదురు చూచునది :**

మరియ తన జీవితము నుండి మరియు తన కుమారుడైన యేసుక్రీస్తు నుండి ఆమె ఎదురు చూచిన కొన్ని విషయములను గమనించగలము. యేసు పుట్టుక సమయమున ఆమె ఒక కన్యగా యేసుకు తల్లి అగుటకు దేవుని చిత్తాన్ని స్వీకరించింది. అనగా సమాజ పారంపర్యములకు విరుద్ధముగా పోవుట, దాని నుండి ఎదుర్కొనవలసిన ఆరోపణలను భరించుట, అపార్థములను ఎదుర్కొనుటకు సిద్ధపడింది. మూడు నెలల పాటు జెకర్యా, ఎలిసబెతుల వద్ద నున్నది (లూకా 1:56), అనగా తన ఇంటిలో ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చెనా? అంతేకాదు తనకు ప్రధానము చేయబడిన యోసేపు ఆమెను రహస్యముగా విడనాడాలని అనుకొన్నాడు (మత్తయి 1:19). ఆమె గర్భవతిగా ఉన్నప్పుడు ప్రజా సంఖ్యలో వ్రాయించుకొనుటకు బెత్లహేమను ఊరికి వెళ్ళవలసి వచ్చెను. కనడానికి స్థలము లేని పరిస్థితి మరియు శిశువు పుట్టిన తరువాత రాజైన హేరోదు నుండి కాపాడుటకు ఐగుప్తునకు వెళ్ళవలసి వచ్చెను.

**మాతృ స్పర్శ - హృదయ ధ్వని :**

మానవ జీవితంలో, తల్లీ పిల్లల అనుబంధం శైశవ దశలో పిల్ల తల్లిలో నుండగానే ప్రారంభమవుతుందని పరిశోధకులు అంటారు. గర్భస్థశిశువు కడుపులో కదులుతూ ఉంటే, మనసులోని మమతానురాగాల మధురిమలు వెల్లువలా పెల్లుబికి, శరీరంలోని శిశువును శరీరంపైనుంచే ఆప్యాయంగా పొదివి పట్టుకుంటుందట మాతృత్వం. మరి బిడ్డకెలా అర్థమవుతుందో గాని, ఆ అనురాగాన్ని అందుకుంటూ, ఇంచుమించు తొమ్మిది నెలలు తనకే సొంతమయిన ప్రపంచం లాంటి తల్లితనువులో గంతులు వేస్తూనేవుంటుందట. అలా అప్యాయతా అనురాగాల నడుమ, ప్రేమపాశలతో పెనవేసుకొని, పంచేంద్రియాలతో పనిలేకుండా గడిపే ఆ ప్రస్థానంలో, ఒక్క శ్రవణేంద్రియం (చెవి) మాత్రమే మాతృహృదయ స్పందనను అనుక్షణం శిశువుకు చేరవేస్తుందనేది వాస్తవం. అంతమాత్రమే గాక విభిన్నమైన పరిస్థితుల నడుమ మాతృహృదయపు భావోద్వేగాలు, తల్లి గుండె వెలువరించే చప్పుళు ళ్, శిశువు మదిలో శాశ్వతంగా ముద్రించబడతాయనేది శాస్త్రీయంగా వివరించబడిన విషయం. అందుకే బిడ్డ బాహ్య ప్రపంచంలోనికి అడుగుపెట్టగానే అక్కడ క్రొత్తగా వినిపించే శబ్దాలకు, భయంతో కెవ్వుమని కేకపెట్టినా, తల్లి తనను అక్కున చేర్చుకొనగానే, తనకు సుపరిచితమైన లబ్ డబ్‌ల గుండెచప్పుడు తాళాన్ని (Rhythm) వింటూ తల్లి తనువుపై సేదతీరుతుంది. అలా పిల్లలు సేదదీరుతారు గనుకనే, అధికశాతం తల్లులు (అప్రయత్నంగానే అయినా) పిల్లలను ఎడమవైపునే (గుండె ఎడమవైపునే ఉంటుంది కాబట్టి) ఎత్తుకుంటారనేది ఒక విశ్లేషణ. ఇలా మాతృహృదయ స్పందనకు, శిశుప్రవర్తనా ప్రక్రియకు అవినాభావ సంబంధం ఉంటుందనే విషయం ప్రయోగాత్మకంగా కూడా నిరూపించబడింది.

యోసేపును, మరియమ్మను మరియు బాలుడైన యేసును పశువుల తొట్టిలో కనుగొని యీ శిశువును గూర్చి గొల్లలు అందరికి ప్రచురము చేసిరి. సంగతులను విన్నవారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి. "అయితే మరియ ఆ మాటలన్నియు తన హృదయములో తలపోసికొనుచు భద్రము చేసికొనెను'' (లూకా 2:18,19).

ఎనిమిదవ దినమున మరియ, యోసేపులు యేసు సున్నతి విషయము దేవాలయములోనికి తెచ్చిరి. అచ్చట వారు సుమెయోనను ప్రవక్తను మరియు హన్నా అను ఒక ప్రవక్తిని కలిసిరి సుమెయోను వారిని ఆశీర్వదించి ఇలా చెప్పెను "ఇదిగో అనేక హృదయాలోచనలు బయలుపడునట్లు, ఇశ్రాయేలులో అనేకులు పడుటకును తిరిగి లేచుటకును వివాదాస్పదమైన గురుతుగా ఈయన నియమింపబడియున్నాడు; మరియు నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోవునని ఆయన తల్లియైన మరియతో చెప్పెను" (లూకా 2:34,35).

యేసు పండ్రెండేండ్ల వాడైనప్పుడు దేవాలయములో బోధకుల మధ్య ఆలకించుచూ - వారిని ప్రజ్ఞతోను, ప్రత్యుత్తరముతోను విస్మయ మొందించెను. అతని తల్లి తండ్రులు అతనిని వెదకుచూ అతనిని దేవాలయములో కనుగొనినప్పుడు - కుమారుడా, మమ్మును ఎందుకీలాగు చేసితివి? ఇదిగో నీ తండ్రియు నేనును దుఃఖపడుచు నిన్ను వెదుకుచుంటి మనగా - యేసు, మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను. వారు ఆయన మాటలు గ్రహించలేదు కాని "ఆయన తల్లి ఈ సంగతులన్నింటిని తన హృదయములో భద్రము చేసికొనెను" (లూకా 2:49-51).

గొప్ప జనసమూహము ఆయనను వెంబడించిరి. ఆయన ఇంటివారు ఈ సంగతిని విని, "ఆయన మతి చలించి యున్నదని" చెప్పి ఆయనను పట్టుకొనబోయిరి (మార్కు 3:20,21). దీనిని బట్టి యేసుక్రీస్తు కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకోగలము. అనగా తన సొంతవారే ఆయనను అర్థము చేసికొనలేదు.

తల్లియైన మరియ క్రీస్తుతో పరిచర్యలో కాక క్రీస్తును వ్యతిరేకిస్తున్న ఇతర కుమారులతో ఉన్నట్లు గమనించగలము. ఒక సంఘటనలో ఆయన సహోదరులును తల్లియు వెలుపల నిలిచి ఆయనను పిలువనంపిరి. వారు ఆయనను పిలిచినప్పుడు ఆయన తన చుట్టు కూర్చున్న వారిని కలయచూచి - "ఇదిగో నా తల్లియు నా సహోదరులును; దేవుని చిత్తము చొప్పున జరిగించువాడే నా సహోదరుడును సహోదరియు తల్లియునని చెప్పెను" (మార్కు 3:31-35). ఈ సంఘటన ద్వారా మరియ తన పిల్లల మధ్య విభజింపబడినట్లుగా తెలుస్తుంది. క్రీస్తు సహోదరులు ఆయనను నమ్మలేక, ఆయన చేయు కార్యములను గ్రహింపలేక ఆయనను తన ఘనతను బహిరంగముగా ప్రదర్శింపమనిరి. కాని యేసు తన్ను పంపిన పరలోకపు తండ్రి తన సమయములో దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు కనిపెట్టుకొని యుండెను (యోహాను 7:1-10). ఇందును బట్టి తల్లియైన మరియ తన కుమారుల లోక సంబంధమైన విలువల మధ్య యేసుక్రీస్తు వెంబడించిన విలువల మధ్య విభజింపబడింది. ఈ భారమును సిలువ చెంతకు చేరే వరకు భరించింది.

**సిలువ చెంత :**

మరియమ్మ ఏటా తన భర్తతో పస్కా పండుగ చేసేందుకు యెరూషలేమునకు వచ్చేది. ఇప్పుడు మిగతా స్త్రీలలో సిలువ మీద తను కన్న కుమారుని పస్కా పశువుగా చేసేందుకు వచ్చింది. కన్నీళ్ళను పానం చేస్తూ మౌనరోదనం చేస్తోంది.

"యేసయ్య చేతులకు కొట్టిన మేకులపై వ్రేలాడలేక, కాళ్ళకు కొట్టిబడిన మేకులపైన భారాన్ని మోపి నిలువలేక సిలువలో క్షణక్షణం యాతన అనుభవిస్తూ ఉన్నప్పటికీ, తల్లియైన మరియ తన కంటపడగానే కరుణతో కదిలిపోతూ, తాను ఈ లోకాన్ని విడిచివెళ్ళిన తరువాత ఆమెను ఎవరు చూస్తారా! అని ఆలోచించడం ప్రారంభించాడు యేసయ్య. ఇంతలో తాను ప్రేమించిన శిష్యుడు (యోహాను) దగ్గర నిలిచియుండటం గమనించి, "అమ్మా! ఇదిగో నీ కుమారుడు!" (సిలువలో యేసు పలికిన 3వ మాట) అంటూ తన తల్లి బాధ్యతను అతనికి అప్పగించాడు. ఆ గడియ నుండి ఆ శిష్యుడు యేసు తల్లి అయిన మరియను తన ఇంట చేర్చుకొన్నాడు (యోహాను 19:27) అయితే యేసు ఆ బాధ్యతను అతనికే ఎందుకు అప్పగించాడో, ఆ శిష్యుడు తల్లి మనసెరిగి ఎలా మసలుకొనగలడో అర్థంచేసుకోవాలంటే, మనం ఒక విశ్లేషణను తెలుసుకోవాలి.

మరియ సిలువచెంత నిలబడియున్నప్పుడు యేసు ఆమె అవసరతను తీర్చాడు. ఆమె సిలువ చెంతకు రావడము క్రీస్తు ఇతరుల చేతిలో బలియైపోయాడనో లేక ఇక ఆయన విలువలనే స్వీకరించాలనో కాని ఆమె ఎదురుచూసినది గొప్ప అద్భుతము మరియు దేవుని గొప్పతనము కాని ఆమె కుమారుని శిక్షను అనుభవిస్తున్న నేరస్తునిలా చూసింది. ఆమె సిలువచెంతకు రావడముతో ఆమె జీవితమే మారిపోయింది. ఆమె సిలువచెంతకు చేరుటకు చేసిన నిర్ణయముతో క్రీస్తు ఆమె కుమారునిగా అతని కర్తవ్యమును గ్రహించినాడు. అచ్చట తన ప్రియ శిష్యుడైన యోహానును చూచి ఆమెను అతనికి అప్పగించినాడు. సిలువ నుండి యోహానుతో అతని ఇంటికి వెళ్ళి యోహానుతోటే ఉండింది. "ఆ ఘడియ నుండి ఆ శిష్యుడు ఆమెను తన ఇంటిలో చేర్చుకొనెను" (యోహాను 19:27). దేవుడే మరియను ఓదార్చి ఆమె యొక్క ఆత్మీయ, మానసిక, శారీరక అవసరతలను సిలువ చెంత తీర్చాడు.

ఆమె సిలువ చెంత పొందిన ప్రేమ ఆమెను మార్చి వేసిందని ఆమె ఇతర విశ్వాసులతో ప్రార్థనలలో తన కుమారులతో పాటు చేరింది అని తెలుస్తుంది (అపొ.కా. 1:14). గత సంవత్సరాలలో మాటలతో తేలేని రూపాంతరము సిలువ చెంత తనలోను, తన ఇతర కొడుకులలోను తెచ్చింది. ఆమె దేవుని దయపొందుకొనిన దేవుని కుమారుని కన్న తల్లిగా ధన్యురాలు అయినా సిలువే ఆమె జీవితానికి కూడా జవాబు. సుమెయోనను ప్రవక్త పలికినట్లు "నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొని పోవునని" చెప్పిన దాని అర్థం ఏమై ఉంటుంది? ఆమె తన కుమారుల మధ్య, పరలోక విలువలు ఈ లోక ఎదురుచూపు మధ్య మరియు క్రీస్తు దేవుని కుమారునిగా పుట్టుకలో శుభవార్తగా ఈ లోకాన్ని రక్షించు రక్షకునిగా ఎదురుచూచినా అతని చావు శాపముగా కనిపించింది. ఆమె దేవుని కుమారునిగా పుట్టిన బిడ్డ మధ్య ఆమె భర్త బిడ్డల మధ్య ఆమెకు ఖడ్గము గుచ్చుకొనిపోయిన అనుభవమును పొందింది.

ఆమె ఈ పరిస్థితిని ఎలా సరిపెట్టాలో, ఆమె పక్షమున ఆమె చెప్పుకోలేకపోయినా ఆమె సిలువచెంత చేరి కన్నీళ్ళు విడువ నిర్ణయించింది. సిలువ చెంతకు రావడమే ఆమెకు దొరికిన ఆదరణ. మనము కూడా మంచివారమే కావచ్చు, ప్రపంచములో ఎన్నో రంగాలలో జయించినవారమే కావచ్చు. కాని సిలువ అనుభవమే మనలను దేవునికి దగ్గరగా తెచ్చేది. ఎందుకంటే సిలువలో శక్తి ఉన్నది అని పౌలు వ్రాసాడు. "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" (1కొరింథీ 1:18). ఈ రోజు కూడా మన జీవితాలను రక్షించు శక్తి సిలువలోనే యున్నది.

**యోహాను ఎదురుచూచునది :**

యోహాను అను పేరునకు 'దైవవరమని' అర్థము. ఇది యోహోనన్ అను పేరు నుండి సంక్షిప్తపర్చబడినది, యోహాను యొక్క తండ్రి జెబదయ, తల్లి సలోమి. యేసు తల్లియైన మరియ యొక్క సహోదరియే సలోమి. యోహాను గలిలయలోని బెత్సయిదాలో నివసించెను. ఈయన ఒక బెస్తవాడు. సలోమికి ఇద్దరు కుమారులు, మొదటి వాడు యాకోబు, చిన్నవాడు యోహాను.

యేసు వీరిని 'బోయనేర్గెస' అని పిలిచేవాడు, అనగా ఉరిమెడువారని అర్థము (మార్కు 3:17). బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క సాక్ష్యము విని యోహాను యేసు శిష్యునిగా మార్చబడెను. యోహాను యేసును బహుగా ప్రేమించెను. యేసు ప్రేమించే శిష్యుడని పిలిచేవారు. ఇతర శిష్యుల కంటే చిన్నవాడు. ఈయన అవివాహితుడు రోషముగలవాడు. దేవుని ప్రేమతో నింపబడినవాడు. తన జీవితాంతము వరకు అనగా యేసు సిలువలో వ్రేలాడబడుతున్నా చివరి వరకు నిలిచివాడు.

యోహాను జీవితమును చూచినట్లయితే ఆయన ఒక ఉద్రేకపూరితమైన వ్యక్తి. యేసుక్రీస్తు తన రాజ్యంతో వచ్చినప్పుడు యోహాను అతని సహోదరుడు ప్రాముఖ్యమైన స్థానములో ఉండాలని కోరినారు (మార్కు 10:35-37). ఈ ఉన్నతమైన స్థానమును ఏవిధంగానైనా పొందాలని తన తల్లిని సిఫార్సు చేయుటకు పంపిరి (మత్తయి 20:21). యోహానుకు తన శక్తి సామర్థ్యాలపై ఉన్న నమ్మకముతో ఏరీతిగానైనా ఆ స్థానము కొరకు ప్రయత్నించాడు. అందుకని యేసు వారికి పరలోక రాజ్య విలువను ఈ లోకపు విలువను వాటి బేధాలను వివరించాడు. ఆ బేధమును ఇలా వివరించాడు. "మీలో ఎవడైనను గొప్పవాడై యుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండవలెను. మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరిన యెడల, వారు అందరికి దాసుడై యుండవలెను" (మార్కు 10:42-44). పరలోక విలువలు మరియు ఈ లోక విలువలు ఒకదానికొకటి విరుద్ధముగా ఉన్నవి.

యోహాను అందరిలో ఉన్నతస్థుడుగా ఉండాలన్న కోరికతో ఎన్నోసార్లు "ఎవరు గొప్పవాడు?" అని చర్చించాడు. ఈ చర్చ యేసుక్రీస్తు రూపాంతరమైన పిదప జరిగింది (లూకా 9:46-50), అప్పుడు యేసు "ఎవడు అత్యల్పుడై యుండునో వాడే గొప్పవాడని వారితో చెప్పెను". వెంటనే యోహాను ఒక పరిస్థితిని గుర్తుకు తెచ్చుకొని యేసు అను పేరులో దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడు కాని మనలను వెంబడించడము లేదని వారిని ఆటంకపరిచితిమని చెప్పాడు. ఈ సంఘటనను బట్టి యోహాను అనుకొని ఉండవచ్చు అతడు వీరికన్న ప్రఖ్యాతి పొందగలడేమోనని ఆపి ఉండవచ్చును. యోహాను ఇతరుల బలహీనతను తన బలముగా గ్రహించి యుండవచ్చును కాని యేసు వారిని ఒకరినొకరు ప్రోత్సహించుకొని, అభినందించుచు ఒకరికొకరము సహాయము చేయువారిగా ఉంటే దేవునికై వారిని నిర్మించిన వారమవుతాము అని నేర్పించాడు.

యోహానుకు అన్ని అతిత్వరలోనే జరగాలి అని ఆశిస్తాడు. ఇంకొక వ్యక్తి ఎంత అవస్థపడినా అతనికి లెక్కలేదు. యేసు తనకు ముందుగా కొందరిని పంపాడు; కాని వారు ఆయనను చేర్చుకొనలేదు. ఆవేశపడి యాకోబును యోహానును "ప్రభువా, ఆకాశము నుండి అగ్ని దిగి వీరిని నాశనము చేయునట్లు మేమాజ్ఞాపించుట నీకిష్టమా" అని అడిగిరి (లూకా 9:51-55). ఆ ప్రజల అవివేకానికి వారిని బట్టి ప్రాధేయపడుటలోని తగ్గింపు స్థాయిని తీసుకొనలేకపోయాడు. అనగా "నీవు చేస్తావా లేక చస్తావా" అని దేవునిపట్ల వైరము ఆవేశమును చూడగలము. ఈ గుణము కోపానికి దారితీస్తుంది. కోపము ఆవేశము చాలాసార్లు ఆలోచన శక్తిని హరింపచేస్తాయి. ఈ కోపాన్ని క్రమశిక్షణలో అలవర్చినప్పటికీ అది ఆవేశములో నాశనాన్నే కూర్చుకొస్తుంది. పరలోక రాజ్యపు విలువల ప్రకారము ఇతర జీవితాలను కట్టుటలోనే రాజ్య అభివృద్ధి. దుష్టుని ఎదిరించుటకు మనమందరము కలసి తోటి మానవుని శక్తి స్వశక్తిగా భావించి క్రీస్తును మన అధికారిగా భావించినప్పుడే అది సాధ్యం. అందుకే మనము ఐక్యంగా జీవించాలి, మన తోటి వారితో మనము పోట్లాడుకొనకూడదు.

ఎవడు గొప్పవాడు? అనే వాదన పస్కా పండుగనాడు వచ్చింది. యేసుక్రీస్తు తన శిష్యుల పాదములను కడిగి, నేను మీ మధ్య పరిచర్య చేయువానివలె ఉన్నాను అని వారికి మాదిరి చూపించెను. యేసు వారితో "మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకుని వలెను ఉండవలెను" అని చెప్పెను. ఆయన ఉపమాన రీతిగా భోజనపంక్తిని వివరించెను. భోజనపంక్తిని కూర్చుండువాడా లేక పరిచర్య చేయువాడా గొప్పవాడు? అని వారిని అడిగెను. అందుకు భోజన పంక్తిని కూర్చుండు వాడే గొప్పవాడు కదా మరి నేను మీమధ్య పరిచర్య చేయువాని వలె ఉన్నాను అని అతని మాదిరి జీవితాన్ని ప్రదర్శించెను.

అంతేకాదు ఇతర సువార్తలకన్న లోతైన సత్యాలు తన పత్రికల్లో మనం చూడగలం. తను వ్రాసిన 5 పుస్తకాల్లో 80 సార్లు ప్రేమను గూర్చి, 70 సార్లు సాక్ష్యమును గూర్చి వ్రాసెను. యోహాను యేసు రొమ్మున ఆనుకొనిన వాడుగా గ్రంథాలు వ్రాసెను. యోహాను వ్రాసిన 5 ప్రచురణల్లో దేవుని ప్రేమను గూర్చి 10 సత్యాలు వ్రాసెను. దేవుని ప్రేమ, తండ్రియైన దేవుడు దైవకుమారున్ని ప్రేమించాడు, కుమారుడైన దేవుడు తండ్రియైన దేవున్ని ప్రేమించాడు, దేవుడు శిష్యులను ప్రేమించాడు, దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. క్రీస్తు తన అపొస్తలులను ప్రేమించాడు, క్రీస్తు విశ్వాసులను ప్రేమిస్తున్నాడు. ప్రతి ఒక్కరు దేవున్ని ప్రేమించాలని ఆశిస్తున్నాడు, విశ్వాసులు ఒకరినొకరు ప్రేమించాలి. ప్రేమ అనేది దేవుని ఆజ్ఞను పరిపూర్ణం చేస్తుంది అను అంశాలు వ్రాసెను. తదుపరి కాలంలో యోహాను యెరూషలేము సంఘమునకు, ఎఫెసు సంఘమునకు కాపరిగా పనిచేసెను. నేడు క్రొత్త పేర్లుతో పిలువబడు రష్యా, ఇరాన్ మరియు టర్కి దేశాల్లో పరిచర్య చేసెను. యోహానుకు ముగ్గురు శిష్యులుండిరి. వారు పోలీకార్పు, ప్రోకొరో మరియు పాపియ. యోహాను యొక్క బలమైన పరిచర్యను చూచి ఓర్వలేక రోమా ప్రభుత్వంవారు యోహానును చెట్టుకు కట్టి కొట్టారు. నిప్పు అంటించారు కాని యేసును తృణీకరించలేదు. చిత్రవధలో ఒక భాగముగా మరుగుచుండిన నూనెలో వేశారు కాని తనకెలాంటి గాయములు కలుగలేదు. మరోమారు విషము ఇచ్చారు కాని చావలేదు. రోమా చక్రవర్తియే ప్రభువని నోటి ద్వారా ఒప్పించ ప్రయత్నం చేశారు కాని 'యేసే ప్రభువని' సాక్ష్యం చెప్పెను. కావున క్రీ.శ.95లో పత్మాసు ద్వీపానికి తీసుకుపోయారు. ఇది గ్రీసు దేశానికి సమీపంలో ఉన్న చిన్న ద్వీపం. ఇది ప్రస్తుతం టర్కీలో ఉన్నది. ఈ ద్వీపం 10 చదరపు మైళ్ళ వైశాల్యం మాత్రమే. ఇచ్చటనే రాబోవుకాల ప్రత్యక్షత ప్రకటన గ్రంథం ఆత్మ దేవుడు వ్రాయించెను. ఇచట 4 పరలోక దర్శనాలు చూచెను. 18 నెలలు చెరసాలలో బంధీగా ఉండి నూతన చక్రవర్తి నర్వా ద్వారా విడుదల పొందెను. యోహాను ఒక యౌవ్వనస్తునికి సువార్త చెప్పి సంఘసభ్యునిగా చేసెను. ఆయన ఒక కృూరమైన హంతకునిగా మారెను. అతన్ని వెదకి క్రీస్తు ప్రేమను వివరించి సాధువుగా మార్చెను. తన 95వ యేట ఎఫెస్సులో ఉంటూ క్రీస్తు ప్రేమను ప్రతిఒక్కరికి బోధించెను. ఇతర శిష్యుల్లా హతసాక్షి కాకుండ స్వభావిక మరణంనొందెను. కాని క్రీస్తు ప్రేమను ప్రకటించుటకు ఎన్నో చిత్రవధలకు గురియైన యోహాను జీవిత గాథ మనకు కనువిప్పు.

**సిలువ చెంత :**

సిలువ చెంత యోహాను పూర్తిగా మారిపోయాడు. అతడు ఉన్నత స్థానము చేరాలన్న పరుగు విలువల నుండి నిజమైన ప్రేమ అనగా స్వార్థములేని సమర్పణ అని గ్రహించాడు. ఈ నిజమైన ప్రేమ గురించి ఎన్నో విషయాలను వర్ణించాడు. యేసు పస్కా పండగరోజు రొట్టెను విరచి వారికిస్తూ 'ఇది నా శరీరము' నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను ఇదే విషయమును రొట్టెల గురించి చెప్పుతూ "మీరు మనుష్య కుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనే గాని మీలో మీరు జీవము గలవారు కారు" (యోహాను 6:53) అని యేసు చెప్పెను. యోహాను ఆ రొట్టెను క్రీస్తుతో పోల్చియున్నాడు. "పరలోకము నుండి దిగివచ్చిన జీవాహారమును నేనే, ఎవడైనను ఈ ఆహారము భుజించితే వాడెల్లప్పుడును జీవించును" (యోహాను 6:51). అదే విధంగా ద్రాక్షారసము యేసుని రక్తము క్రొత్త నిబంధనకు సాదృశ్యముగా ఉన్నది. యేసు "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు" అని చెప్పెను (యోహాను 15:1,2). ఇంకా "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" (యోహాను 15:13).

యోహాను సిలువలో క్రీస్తు ప్రేమను అర్థం చేసుకొన్నాడు. యేసు భోజన సమయమున చేసిన వినయ పరిచర్యను బట్టి మరింత గౌరవము యేసుపట్ల పెరిగింది. ఇప్పటి వరకు యోహాను ఇతరులపై పెత్తనము చేయడము గొప్ప అనుకొన్నాడు కాని సిలువ చెంతనే అతని విలువలు మారిపోయాయి.

**యోహాను తన గురువు చెంత నేర్చుకొన్న గొప్ప పాఠములు :**

1. క్షమించేవాడు అందరిలో ఘనమైనవాడు.
2. సేవచేయువాడు అందరిలో ఘనమైనవాడు.
3. దేవుని చిత్తములోనికి బాప్తీస్మము పొందినవాడు అందరిలో ఘనమైనవాడు. (బాప్తీస్మము = నా ఇష్టానికి మరణించడం, దేవుని కొరకు జీవించుట)
4. జీవిత ఉద్దేశానికి జీవించువాడు అందరిలో ఘనమైనవాడు.
5. తగ్గింపు గలవాడు అందరిలో ఘనమైనవాడు.
6. ప్రేమ గల హృదయము గలవాడు అందరిలో ఘనమైనవాడు.

దేవుడు ప్రేమయైయున్నాడని యోహాను అనుభవపూర్వకముగా వివరిస్తున్నాడు. సొంత సహోదరుని ప్రేమించలేనివారు దేవుని ప్రేమించలేరు. యోహాను ప్రేమ గురించి కొన్ని ఘనమైన సత్యములను వివరించాడు.

1. యేసే పరలోకము నుండి వచ్చిన జీవాహారము. "నేనిచ్చు ఆహారము లోకమునకు జీవముకొరకైన నా శరీరమే" (యోహాను 6:51).
2. యేసు గొఱ్ఱెలకు మంచి కాపరి. "మంచి కాపరి గొఱ్ఱెల కొరకు ప్రాణము పెట్టును" (యోహాను 10:11).
3. యేసు నిజమైన ద్రాక్షావల్లి. "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" (యోహాను 15:13).
4. మనము కూడా సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము "ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము" (1యోహాను 3:16).
5. దేవుడు ప్రేమాస్వరూపి. "ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు" (1యోహాను 4:8).
6. "ఎవడైనను - నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును. తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు" (1యోహాను 4:20).
7. "మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను'' (1యోహాను 4:10) ఇందులో ప్రేమయున్నది.
8. "మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై దాని నమ్మికొని యున్నాము; దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు. ప్రేమయందు నిలిచి యుండువాడు దేవునియందు నిలిచి యున్నాడు, దేవుడు వానియందు నిలిచియున్నాడు" (1యోహాను 4:16).

యేసుని సిలువచెంత యోహాను ప్రేమను బట్టి పొందిన మార్పు అతడు యేసు తల్లిని తన తల్లిగా తన ఇంట చేర్చుకోగలిగాడు (యోహాను 19:26,27). క్రీస్తు సహోదరులు, సహోదరీలు ఆ సమయములో ఏమైయుండవచ్చు! ఏమైనా యేసు దేవుని చిత్త ప్రకారము జరిగించువానిని తన రక్త సంబంధి కన్నా ఎక్కువ విలువను ఇచ్చుచున్నాడు. దేవుడు అందరిని సమాన దృష్టితో చూచువాడు. మనము ఒకరితో ఎంత మంచి సంబంధ బాంధవ్యాలు కలిగి ఉన్నవారమని కాదుకాని ఎంత వరకు మనము దేవుని చిత్తాన్ని నెరవేర్చుచున్నాము అనునది ముఖ్యము. యేసుక్రీస్తు దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి మొదటి స్థానము నిచ్చాడు. ఆయన ఏ ఒక్కసారి తన సహోదరుల ప్రవర్తన గురించి ప్రస్తావించలేదు. అయినా కీర్తనాకారుడు యేసు గురించి ముందే ప్రవచించాడు. "నా సహోదరులకు నేను అన్యుడనైతిని నా తల్లి కుమారులకు పరుడనైతిని" (కీర్తనలు 69:8).

యోహాను యేసునకు ప్రియమైన శిష్యునిగా వర్ణించుకొన్నాడు. యోహాను యేసు రొమ్మున ఆనుకొనిన శిష్యుడు (యోహాను 13:23). యేసును అందరు పరిత్యజించిన సమయములో యోహాను మాత్రము సిలువ యొద్ద నిలచియున్నాడు. ఆయన యేసు నుండి ఆ ప్రేమను పొందుకొన్నాడు. ఈ ప్రేమ వ్యక్తి నుండి వ్యక్తికి ప్రవహిస్తుంది. అదే ప్రేమతో ఇప్పుడు యేసు తల్లియైన మరియను ఆమె అవసరతలో ఆదరించగలిగాడు. ప్రేమ అంటే ఒక పరాయి వ్యక్తికి నిన్ను నీవు శ్రద్ధ చేసినట్లు అతనిపట్ల శ్రద్ధ చూపుటయే ప్రేమ. కాని ఈ సమాజములో మన సొంతవారినే, మనతో మంచిగా ఉన్నవారిని కూడా నమ్మలేకపోవుచున్నాము. ఎందుకంటే అందరూ నన్ను వారు ఏవిధంగా దోచుకుంటారో అనే భయము వలన. వారు మన మంచితనాన్ని అవకాశంగా తీసుకొంటారేమో అనే భయం. అందుకే మనలను మనము బిగబట్టుకొని దేవుని ప్రేమను ఇతరులకు అందించలేకపోవుచున్నాము. కాని మనము పరిశుద్ధాత్మచేత నడిపింపబడినప్పుడు ఈ ప్రేమ సాధ్యమవుతుంది. "మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది" (రోమా 5:5).

యేసుక్రీస్తు సిలువపై మనకు చూపిన ప్రేమ రక్తసంబంధాలకన్నా విలువైన ప్రేమ. ప్రేమ అనగా దేవుని కలిగియుండుట. ప్రేమ అనగా అర్హతలేని వారికి ఇచ్చుట. ప్రేమ అనగా వారు మనకు గాయము కలిగించినా వారిని క్షమించుట. ప్రేమ అనగా మన హృదయాన్ని తెరచి దేవునికి మనపై అధికారమిచ్చి ఆయన చేతనే నడిపించబడుట. ప్రేమ అనేది మన ఇష్టాన్ని వదలి దేవుని చిత్తాన్ని స్వీకరించుట. ఈ ప్రేమను యోహానుకు ఒకరు వివరించకున్నా అతడు అనుభవపూర్వకముగా గ్రహించిన లోతైన ప్రేమను మనము కూడా ఈ సిలువచెంత పొందగలము.

**ప్రభువు ఎంపిక :**

మరలా సిలువ సన్నివేశానికి తిరిగి వస్తే - తల్లి హృదయమెరిగిన తనయుడు సిలువపైన, తనయుని కోసం రోదిస్తున్న తల్లి పుడమిపైన, ప్రభువు రొమ్మును ఆనుకునివుండే శిష్యుడు అవనిపైన, శిష్యుని ప్రేమనెరిగిన ప్రభువు మ్రానుపైన - మాతృహృదయ సుకుమార స్వరఝరిని శైశవ దశలోనే మదిని నిక్షిప్తం చేసుకున్న ప్రభువు, సిలువలో వ్రేలుడుతూవున్నా ఆ తల్లి మనసెలా తల్లడిల్లుతుందో తెలుసుకున్నాడు. ఇన్నాళ్ళూ తన రొమ్మున అనుకోవడం వలన తన మనసును అర్థం చేసుకొనగల శిష్యునికి, అంటే ఏ సమయంలో తానెలా స్పందిస్తాడో స్పష్టంగా తెలిసిన శిష్యునికే తన తల్లి బాధ్యతను అప్పగించడానికి నిశ్చయించుకున్నాడు. అంటే తల్లియైన మరియ మనసెరిగి మసలుకోవడం, తాను ప్రేమించిన తన శిష్యునికే సాధ్యమని ప్రభువు గ్రహించాడు. ప్రభువు ఎంపిక ఎంత అద్భుతంగావుందో గమనించండి. ప్రభువు సెలవియ్యగానే, బాధ్యతను స్వీకరించడాన్ని మహద్భాగ్యంగా ఎంచుకున్నాడు ఆ శిష్యుడు.

ప్రభువు పలికిన అమూల్యమైన సిలువ పలుకులలో మూడవదైన ఈ మాట ప్రభువు తన బాధ్యతను నెరవేర్చిన విషయాన్ని వివరంగా తెలియజేస్తుంది. మనంకూడా మన బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరతను సూచిస్తుంది. హింసింపబడుతూ హితాన్ని కోరినా, శ్రమపొందుతూ ప్రేమను చూపినా, కష్టాలను అనుభవిస్తూ కరుణను కురిపించినా, అది ప్రభువుకే సాధ్యమయ్యింది. ప్రభువుకే సాధ్యమవుతుంది. నాడు శ్రమపొందుతూ వున్నప్పటికీ, తల్లి బాధ్యతను మరువకుండా నెరవేర్చిన ఆ ప్రభువు నేడు మన హృదయంలో కూడా నివసిస్తే ఎలా వుంటుందంటారు? మనకేమి కావాలో అడగకముందే ఆయన తెలుసుకుంటాడు. దానిని నెరవేర్చే బాధ్యతను కూడా ఆయనే తీసుకుంటాడు. ఆయన హృదయమెరిగిన వారికే ఆ భారాన్ని అప్పగిస్తాడు. అలా అనుక్షణం నా కోసమే ఆలోచిస్తూ, అడగకముందే అన్నీ అనుగ్రహిస్తూ, అనుగ్రహించబడినదే నేనాశిస్తూ, ప్రభునికోసమే నే జీవిస్తూ, నిర్వచనీయమా ఆ అనుబంధం! ప్రభునితో మన ప్రేమానుబంధం!

- జీవపు మాటలు, ప్రశంసా పత్రం, సమర్పణ్ సౌజన్యముతో...

SUBSCRIBE ...శబ్దము వచ్చిన తరువాత యేసు మాత్రమే అగపడును - లూకా 9:36
MAHIMA SABDAM
TELUGU CHRISTIAN NEWS
Mahima Sabdam E-Paper
www.mahimasabdam.com
Christian News - Magic Shows - Testimony's
Daily Bread - Special Stories - Children Song's
www.mahimasabdam.com
SUBSCRIBE NOW
MAHIMA SABDAM
YOUTUBE CHANNEL
YouTube

## గమనిక

మహిమ శబ్దం పత్రికలో ప్రచురించిన యే ప్రకటనలు అయిన ఇతర పత్రికలలో ప్రచురించినచో మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సంబంధము లేదు. మరియు మా పత్రికలో ప్రచురించే ప్రకటనలకు మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సబంధం లేదు. ప్రకటనలకు పూర్తి బాధ్యులు ప్రకటనకర్తలు మాత్రమే. దయచేసి పాఠకులు గమనించగలరు.

మరనాత వచ్చుట మీది వంతు - ప్రార్థించుట మాది వంతు - స్వస్థపర్చుట ప్రభుని వంతు రేప్చర్
ఆయన (యేసు) నానావిధ రోగములచేత పిడింపబడిన అనేకులను స్వస్థపరచి,
అనేకమైన దయ్యములను వెళ్ళగొట్టెను (మార్కు 1:34)
దేవుడు యం.దేవదాసు అయ్యగారికి బయలుపరచిన
బైబిలు మిషను స్వస్థిశాల
స్వస్థిశాలకు వచ్చుట వలన మేలు కలుగును
వేములూరు
స్వస్థత ప్రార్ధనా కూటము
ప్రతి శుక్రవారము ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
ఏన్గెడీ మహిమ మందిరము, వేములూరు,
కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
ప్రేమతో ఆహ్వానించువారు
అందరికీ ప్రేమ పూర్వక ఆహ్వానము
స్వస్థిశాల వ్యవస్థాపకులు
రెవ.బి.షాలేము రాజు గారు B.Com
జాయింట్ సెక్రెటరీ - బైబిలుమిషను
రెవ.బి.పీటర్ ప్రభు సునాథ్ B.Sc., B.Min
సెల్ : 94945 77711




నీ మందిరంలో ఒక దినము గడుపుట వెయ్యి దినముల కంటే శ్రేష్ఠము - కీర్తనలు 84:10
Regd.No.51/2014
ESTD : 1997
బేతేలు ప్రేయర్ మినిస్ట్రీస్
ఈస్ట్‌రైల్వే స్టేషన్ రోడ్, బాలాజీ పేట, మెయిన్ రోడ్, రాజమండ్రి
సంఘ స్థాపకులు
రెవ.కడవల రాజు గారు, శ్రీమతి లూధియమ్మ గారు
ఆదివారం ఆరాధన కార్యక్రమములు
ఉ॥ 8.30 ని॥ల నుండి ఉ॥ 10.30 ని॥ల వరకు (రాజవోలు)
ఉ॥ 10.30 ని॥ల నుండి 12.30 ని॥ల వరకు మరియు
సా॥ 6.30 ని॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు (బాలాజీపేట)
ఉ॥ 10.30 ని॥ల నుండి మ॥ 12.30 ని॥ల వరకు (ఆల్కాట్ గార్డెన్)
ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 1.30 ని॥ల వరకు (సీతంపేట)
సా॥ 6.30 ని॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు (శాటిలైట్ సిటీ, రాజీవ్ గృహకల్ప)
ప్రార్థన అవసరతల కొరకు
97044 58888
99591 87777
99490 55888
శుక్రవారం ప్రత్యేక ప్రార్థన కూటములు
ఉ॥ 10.30 ని॥ల నుండి మ॥ 12.30 ని॥ల వరకు (రాజవోలు)
ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు (బాలాజీ పేట)
ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు (ఆల్కాట్ గార్డెన్స్)
రా॥ 7.30 ని॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు (సీతంపేట)
రా॥ 7 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు (శాటిలైట్ సిటీ, రాజీవ్ గృహకల్ప)
ప్రతి నెల 1వ తేదిన సాయంకాల స్తుతి ఆరాధన
సా॥ 6.30 ని॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు (బాలాజీపేట)
ప్రతి నెల 2వ, 4వ గురువారము
సా॥ 6.30 ని॥లకు యవ్వనస్థుల ప్రత్యేక ఆరాధన
పాస్టర్ కడవల రాము గారు
మ్యారేజీ రిజిస్ట్రార్
Ramu Kadavala  Ludiya Raj  Ramu kadavala
పాస్టర్ కడవల మణికుమార్ గారు




క్రైస్తవ ప్రాథమిక పాఠములు
క్రైస్తవుడగు ప్రతి వ్యక్తి తప్పక
నేర్చుకోవలసిన 24 పాఠములు
ఎస్.విజయప్రకాష్ సువార్తికులు
58-24-22, సంజీవయ్యనగర్, రాజమండ్రి - 5
సెల్: 93469 52065, 99631 26364
ఫోన్ పే & గూగుల్ పే : 70320 87752
బుక్స్ రిజిస్ట్రర్ పోస్ట్‌లో పంపబడును






ఉపదేశకులు:
పాస్టర్. విజయబాబు
ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు
అపో.కా 2:46
యేసుతో 50 రోజులు
2025 మార్చి 4వ తేది నుండి
ఏప్రియల్ 22వ తేది వరకు
కోటక్ మహేంద్ర బ్యాంక్ ఎదుట, ALN బ్లోసమ్స్ స్కూల్ దగ్గర,
బాలాజీపేట, రాజమహేంద్రవరం
ప్రతిరోజు రాత్రి 7.00 గంటలకు
వివరములకు: 9912917228

పావురస్వరం టీ.వి. కార్యక్రమములు
శుభవార్త ఛానల్‌లో
ప్రతి మంగళవారం
ఉ॥ 7.30 ని॥లకు
నిరీక్షణ ఛానల్‌లో
ప్రతి సోమవారం
సా॥ 4.30 ని॥లకు
ప్రతి ఆదివారం ఉ॥ 10.30 గం॥ల నుండి 12.30 గం॥ల వరకు మొదటి ఆరాధన
ప్రతి ఆదివారం రాత్రి 7 గం॥ల నుండి 9.30 గం॥ల వరకు రెండవ ఆరాధన
ఎ.పి.ప్రేయర్‌టవర్‌లో ఆరాధన జరుగును. మీకు వీలు అయితే ఒక్కసారి రండి.
బ్రదర్ విశ్వం గారు,
పసువుల ఆసుపత్రి ఎదురుగా, కోర్లమ్మపేట,
రాజమండ్రి, సెల్ : 9848571523



నీ వాక్యము నా పాదములకు దీపము - కీర్తనలు 119:105
వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్
వివిధ భాషలలో బైబిళ్ళు, స్టడీ బైబిళ్ళు, వ్యాఖ్యానాలు,
చరిత్ర పుస్తకాలు, భక్తుల జీవిత చరిత్రలు,
పాటల పుస్తకాలు, గోడ వాక్యాలు,
గిఫ్ట్ ఆర్టికల్స్ మొదలగునవి అమ్మబడును
వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్
బైపాస్ రోడ్, రాజమండ్రి - 3. సెల్: 99892 79403



# కడియం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గము ఎంపిక




**కడియం** : 2025 మార్చి 3వ తేది సోమవారం ఉ॥ 10 గం॥లకు కడియం మండల పాస్టర్స్ ఫెలోషిప్ మరియు క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క సర్వసభ్య సమావేశము కడియం గ్రామంలో రెవ.డి.ఎల్.వెూడీ మందిరములో ఘనముగా జరిగింది. ఈ సమావేశంలో ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.పరంజ్యోతి, గౌరవ అధ్యక్షులు రెవ.జయశీల్, ఉపాధ్యక్షులు రెవ.ప్రసన్నకుమార్ వేదికను అలంకరించగా సెక్రటరీ రెవ.సి హెచ్.రత్నదీప్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఫెలోషిప్ పెద్దలు ఫెలోషిప్ సభ్యులను ఉద్దేశించి శుభములు మరియు వాక్య సందేశములు అందించిరి. అనంతరం కడియం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గముగా ఎంపిక చేయబడినారు. మండల సీనియర్ నాయకులు రెవ.డా॥ఎమ్.కరుణాకర్, రెవ.డా॥డి.పరంజ్యోతి ఆధ్వర్యంలో ఎంపిక చేయడమైనది. నూతన కార్యవర్గం ప్రెసిడెంట్‌గా రెవ.డి.ఎల్.మూడీ, వైస్ ప్రెసిడెంట్‌గా రెవ.డా॥ఎస్.జీవరత్నం, సెక్రెటరీగా రెవ.పి.సామ్యూల్ రాజు, జాయింట్ సెక్రెటరీగా రెవ.డి.యేసు రత్నం, ట్రెజరర్‌గా రెవ.సి హెచ్.రత్నందీప్‌లు ఎంపిక చేయబడినారు. నూతనముగా ఏర్పాటు చేయబడిన కార్యవర్గ సభ్యులను ప్రస్తుత కార్యవర్గ సభ్యులు మరియు ఫెలోషిప్ సభ్యులు ఘనముగా సత్కరించిరి. అలాగే ఫెలోషిప్ అభ్యున్నతికి కృషి చేసిన పాత కమిటీ సభ్యులను నూతన కమిటీ సభ్యులు ఘనముగా సత్కరించారు. ఈ కార్యక్రమములో పాల్గొనిన సేవకులందరికి ప్రెసిడెంట్ రెవ.డి.ఎల్.మోడీ వారి సంఘము శ్రేష్టమైన బహుమతిని మరియు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలములో ఉన్న ఫెలోషిప్ సభ్యులందరూ ఏకీభవించారు.

# క్షమాపణ

నీయొద్ద క్షమాపణ దొరుకును (కీర్తనలు 130:4).

మానవ రక్షణ చరిత్రలో యేసుస్వామి జీవిత సంఘటన ఓ మరపు రాని సన్నివేశం. ఇది సర్వలోకాన్ని దేవుడు క్షమించిన విధానానికి ప్రత్యక్ష తార్కాణం. కీర్తనాకారుని సాక్ష్యంకూడా ఇదే వ్యక్త పరచింది. దైవక్షమాపణ క్రీస్తుద్వారా ప్రతి వ్యక్తికి లభిస్తుంది. స్వతహాగా వ్యక్తి పాపి. కావున క్షమాపణ అత్యవసరం (రోమా 3:23,24). రక్షిండబడ్డ పాపి దేవునిచే ప్రేమించబడి, క్షమించబడ్డవాడు.

పన్నెండవ లూయిూన్ యను ఫ్రాన్సుదేశపు రాజుకు తాను సింహాసన మధిష్టించక పూర్వ మనేకమంది శత్రువులుండిరి. రాజ్యాధికారం స్వీకరించగానే తన శత్రువుల పేర్లన్నిటితో ఒకజాబితా తయారుచేసి వారి పేర్ల కెదురుగా నల్లని సిలువగుర్తులు వేసెనట. ఆ విషయం తెలుసుకొన్న శత్రువులందరూ పారిపోయారు, అయితే రాజు వారందర్ని పిలిపించి ఈలాగు చెప్పాడు. "ప్రభు సిలువ క్షమాహృదయాన్ని నేను నిత్యమూ జ్ఞాపకం చేసుకొంటానికై మీ పేర్ల కెదురుగా నల్లని సిలువ గుర్తులువేశాను. ఇప్పుడు మిమ్మల్నందర్ని క్షమిస్తున్నాను."

అందుకే పౌలంటాడు - ఆ కుమారుని యందు మనకు విమోచనం అనగా పాపక్షమాపణ కలుగుచున్నది (కొలస్సీ 1:14).

**- రెవ.కె.ఎల్.రిచర్డ్ సన్**

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక E - PAPER కొరకు మన వెబ్‌సైట్ QR CODE స్కాన్ చేసి చదువగలరు.

## మహిమ శబ్దం వారపత్రిక

## యాజమాన్య ప్రకటన


**As prescribed in the Registratrion of News Papers (Central Rules 1956) Form IV Rule 8**

| | | |
|---|---|---|
| 1. | ప్రచురణ స్థలం | : డోర్.నెం. 73-4-4/1, నారాయణపురం, రాజమండ్రి - 533 105 |
| 2. | ప్రచురణ వ్యవధి | : వారపత్రిక, (ప్రతీ శుక్రవారం) |
| 3. | ముద్రాపకుని పేరు | : గోపు నాగేశ్వరరావు |
| | భారతీయుడేనా | : అవును |
| | చిరునామా | : డోర్.నెం. 73-4-4/1, నారాయణపురం, రాజమండ్రి - 533 105. |
| 4. | ప్రచురణకర్త పేరు | : గోపు నాగేశ్వరరావు |
| | భారతీయుడేనా | : అవును |
| | చిరునామా | : డోర్.నెం. 73-4-4/1, నారాయణపురం, రాజమండ్రి - 533 105. |
| 5. | సంపాదకుని పేరు | : గోపు నాగేశ్వరరావు |
| | భారతీయుడేనా | : అవును |
| | చిరునామా | : డోర్.నెం. 73-4-4/1, నారాయణపురం, రాజమండ్రి - 533 105. |
| 6. | వాటాదారుల పేరు షేర్ హోల్డర్ల పేర్లు చిరునామాలు | : డోర్.నెం. 73-4-4/1, నారాయణపురం, రాజమండ్రి - 533 105. |

**గోపు నాగేశ్వరరావు** అను నేను తెలిసినంతవరకు పై విషయములు యదార్థములని దృవీకరించుచున్నాను.

**14-03-2025** (సం.) గోపు నాగేశ్వరరావు
ప్రచురణ కర్త



దైవ సందేశాలు, రాష్ట్ర వ్యాప్తంగా జరుగు క్రైస్తవ సభల సమాచారం, చరిత్ర, సైన్సుతో కూడిన వాస్తవ సంఘటనలు, ప్రపంచ వ్యాప్త క్రైస్తవ వార్తా సమాచారం, అద్భుత సాక్ష్యములు, మిషనరీల జీవిత చరిత్ర, ఉపమానములు, ఇంకా అనేక ఆధ్యాత్మిక రచనలతో వెలువడుతున్న.....

**మహిమ శబ్దం** ఆధ్యాత్మిక వారపత్రిక

వివరాలకు : 9959917910, 9390209376

www.mahimasabdam.com.

mahimasabdam.tv@gmail.com


"యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది" (కీర్తనలు 116:15)

# పరలోక పిలుపు



**కీ॥శే॥డా॥ పిట్టా ప్రసాద్ బాబు గారు**

జననం : 31-01-1976 మహిమ ప్రవేశం : 11-03-2025

కీ॥శే॥డా॥ పిట్టా ప్రసాద్ బాబు గారు మంచికి మారు పేరుగా జీవించి
మా నుండి భౌతికముగా దూరమైన మిమ్ములను మేము మరువలేము...
నిత్య సంతోషరాజ్యములో ప్రభువుతో నివశిస్తున్న మీ జ్ఞాపకాలు మరువలేనివి...

మీ... **రెవ.పి.యం.రాజు** B.A., B.Th.,

**కుటుంబసభ్యులు** మరియు ప్రభువైన యేసుక్రీస్తు సంఘము సంఘసభ్యులు

ఆదరణ కూడిక : **2025 మార్చి 19**వ తేది బుధవారం, ఉ॥ **10** గం॥లకు, ప్రభువైన యేసుక్రీస్తు సంఘము, నీళాజియర్ హాస్పటల్ ఎదురుగా, ఇందిరానగర్, తాడితోట, **రాజమండ్రి** నందు జరుగును

సెల్ : **93900 77217, 92466 58766, 0883-2440430**

# ఘనముగా జరిగిన 21వ వార్షికోత్సవ ప్రపంచ మహిళ దినోత్సవము



2025 మార్చి 8వ తేది శనివారం, ఉ॥ 9 గం॥లకు బేయేర్షెబా సంఘం రాజమండ్రి వారి ఆధ్వర్యములో గోకవరం, ఆర్.ఆర్. కాలనీ, గాడ్స్ గ్రేస్ టెంపుల్‌లో 21వ వార్షికోత్సవ ప్రపంచ మహిళ దినోత్సవము ఆశీర్వాదకరముగా జరిగింది. ఈ కార్యక్రమములో కన్వీనర్, దైవజనురాలు ఎస్.స్వర్ణదీపక్ గారు అధ్యక్షులుగా నడిపించారు. దైవజనురాలు రెవ.వసంత గారు, రెవ.నల్లి ఫీబే గారు వాక్య సందేశము అందించారు. అనంతరం శ్రీమతి కుప్పాల ప్రసన్న కుమారి గారు సాక్ష్యము తెలిపారు. చర్చ్ యూత్ వారు ఆరాధన చేసారు. స్థానిక సంఘకాపరి, దైవజనురాలు సిస్టర్ టి.రాణి గారు శుభములు అందించారు. అనంతరం వచ్చిన వారందరికి ప్రేమ విందును ఏర్పాటు చేసారు.





దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును... వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. - యెషయా 61 : 3






రెవ. డా॥ యన్.వి. రావులన్న

ప్రతి మంగళవారం ఉ॥ 9 గం॥లకు

# కాతేరు బేతెస్థలో యేసయ్య అద్భుతాలు

అద్భుతమైన ప్రార్థన మందిరములో అద్భుతమైన కార్యములు పొందుటకు చూడరండి

అందరికీ ఆహ్వానము

తిరుమలాకాలేజ్ ఎదురుగా, బేతెస్థ ప్రార్థన మందిరము, **కాతేరు**

వివరములకు : 9393 515757



మరనాత (1కొరింథి 16:22). ఆయన మీతో చెప్పునది చేయుడి (యోహాను 2:5). ప్రభువైన యేసూ రమ్ము (ప్రక. 22:20).

దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి బయలుపరచిన

# బైబిలు మిషను మహాసభలు

రాజమండ్రి

H.O : గుంటూరు



BIBLE MISSION
GOD'S REVELATION TO SH. M. DEVADAS

2025 ఏప్రిల్ 8 మంగళవారము 9 బుధవారము 10 గురువారము

దైవాశీర్వాదములు ధారాళముగా అందుకొని, మహిమ మేఘములో ప్రభుని ఎదుర్కొనుటకు రండి

చెరుకూరి గార్డెన్స్, RTC కాంప్లెక్స్ పైభాగం కుడివైపుకు, J.N. రోడ్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా

దైవవాక్య వర్తమానముల వేళలు: ఉదయము 10 గం॥ల నుండి మధ్యాహ్నము 2 గం॥ల వరకు క్రీస్తు సిలువ ప్రభావ వెల్లువ కూడిక

అందరికి ఆహ్వానము

సాయంకాలము 6.30 గం॥ల నుండి రాత్రి 10 గం॥ల వరకు బహిరంగ సభ (మిషను పెద్దలు భోదింతురు)



ముఖ్య ప్రసంగీకులు
రెవ. డా॥ జె. శామ్యేల్ కిరణ్ అయ్యగారు
ప్రెసిడెంట్, గుంటూరు

వాక్యోపదేశకులు



రెవ. పి. జాన్ దేవదాస్ గారు
వైస్-ప్రెసిడెంటు, విజయవాడ

రెవ. డి. సుధాకర్ గారు
జా॥ సెక్రటరీ, ఈమని

రెవ. యం. రవి గారు
జా॥ సెక్రటరీ, ఒరిస్సా

మరియు గవర్నింగ్ బాడీ మెంబర్స్



ప్రేమతో ఆహ్వానించువారు

రెవ. జె. ఆగమనరావు
జా॥ సెక్రటరీ, గుమ్మిలేరు

రెవ. కె. ప్రశాంత్ కుమార్
సెక్రటరీ, రాజమండ్రి

తూర్పుగోదావరి జిల్లా రెవరెండ్స్, పాస్టర్స్, సేవకులు, సేవకురాండ్రు

వివరములకు 8106073322

గమనిక : దూరప్రాంతముల నుండి వచ్చువారికి ఉచిత భోజన సదుపాయం కలదు


Edited, Printed & Published by G. Nageswara Rao, On behalf of Mahima Sabdham Imprints, 73-4-1, Narayanapuram, Rajahmundry. Cell : 93902 09376